ఈ వారం శృంగార కథ

# మొదటి అనుభవం

విశ్వనాథ గణపతిరావు

నాకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో మేనేజర్‌గా అపాయిమెంట్ ఆర్డర్ చేతికందగానే మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కసాగింది. చిన్న వయసులోనే పెద్ద ఉద్యోగం సంపాదించ గలిగినందుకు మా పెద్దవాళ్ళు చాలా సంతోషించారు. నా సంతోషానికి మరో కారణముంది. అక్కడ మా బావ ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పని చేస్తూ ఉండడమే కాకుండా వాళ్ళ ఇంటెదురుగా ఉన్న హంస... ఉత్త హంసేమిటి, రాజహంస లాంటి ఆమెతో గతంలో ఉన్న విచిత్రమైన అనుభవం నా మనో ఫలకంపై కదలాడి తనువంతా గిలిగింతగా అనిపించడమే ఆ మరో ఆనందానికి కారణం.

అందుకే అపాయింట్‌మెంటుకి ఇంకా పదిరోజులు టైమున్నా ఈ రోజే బయలుదేరిపోయాను.

"టికెట్!" అన్న కండక్టర్ పిలుపుతో ఉలిక్కిపడి చూసాను. అమలాపురంలో బస్సెక్కిన తరువాత టికెట్ తీసిన జ్ఞాపకం లేదు. తరువాత తీద్దామనుకుంటుండగానే ఆలోచనలన్నీ ఆ హంస వైపు పోయాయి!... గబగబా జేబులోంచి డబ్బులు తీయబోతుంటే మోచేతికి ఏదో మెత్తగా తగిలింది. చేయి తీయకుండా చూస్తే ప్రక్కనే కూర్చున్నామె కుడి వక్షం తగిలింది.

ఆమె నా వైపు ఒకసారి చూసి ఏమీ పట్టనట్టు అటు ముఖం తిప్పుకుంది.

నేను నా చేతిని అతి బలవంతంగా అక్కడి నుండి తీసి జేబులోంచి డబ్బులు తీసి కండక్టర్‌కిచ్చాను. అతడు టికెట్టిచ్చి తపోభంగం చేసినంత ధీమాగా నా వైపు చూసి చిన్నగా నవ్వివెళ్ళిపోయాడు.

నాకు చిర్రెత్తుకొచ్చింది.

అప్పుడు నా ప్రక్కనున్నామె వైపు తేరిపార చూసాను. సన్నగా ఉన్నా అందంగానే ఉంది. నీలిరంగు షిఫాన్ చీరలో చిన్న పిల్లలా కనిపిస్తున్నా పాతికకు పైనే ఉంటుంది వయసు. కలెక్టర్ మామిడి పళ్ళలా కాస్త పొడవుగా ఉన్న ఆమె పాలిండ్లు నిటారుగా నిలువ లేక కాస్త సోలిపోతూ కనిపించాయి, పైటచాటు నుండి!... ఆ పైట వెనుక జాకెట్టు, ఆ జాకెట్టు వెనుక బ్రా... ఆ వెనుక పుష్టిగా ఉన్న వెన్నెల ముద్దలా అన్నీ నా కళ్ళ నిండుగా కనిపించసాగాయి. ఆమె బిగుతైన జాకెట్టు క్రింద నుండి సన్నని నడుము, దాని క్రింద చీర మడతల్లోంచి లోలంగా వరకూ బయటే ఉన్నాయి. ఇక లోపలి సంపద ఎంతందంగా ఉంటుందో అనుకున్నాను. పరాయి స్త్రీని అలా చూడ్డం సభ్యత కాదని అనిపించినా ఎందుకో చూడకుండా ఉండలేక పోతున్నాను.

బస్సు కుదుపులకు ఆమె జరిగి వచ్చినా భుజానికి 'ఢీ'కొని నా వైపు చూసి చిన్నగా నవ్వింది. నేనా ఛాన్స్ వదులుకోదలచు కోలేదు. నేను నవ్వుతూ అటూ ఇటూ చూసాను. మా ముందు సీటులో వాళ్ళకుగాని, వెనుక వాళ్ళకుగాని మేము కనిపించే ఆస్కారం లేదు. ఎందుకంటే అవి ఎత్తుగా ఉన్నాయి.

నాకు దగ్గరగా జరిగిన ఆమె మరలా దూరంగా జరిగే ప్రయత్నం చేయలేదు. అంటే నాకు ఆమె అవకాశం ఇస్తుందన్నమాట!... దీన్ని వదులుకుంటే అక్కగారింటెదురు హంసను... ఆమె ఇచ్చిన అవకాశాన్ని వదులుకున్నట్టే ఇదీ అవుతుంది.

ఆ రోజు... సూట్ కేస్‌తో అక్కగారి ఇంటిమెట్లెక్కుతూ ఏవో మాటలు విని వెను తిరిగి చూసాను, ఎదురింటి దగ్గర గుమ్మానికి చేరబడి నించున్నా మేను!... 'అబ్బా!... నా కళ్ళను నేనే నమ్మలేని అందంతో, లోకంలో మనోహరమంతట్నీ అక్కడే రాశిపోసినట్లుగా ఉందామె!... గులాబీ రంగు ఛాయతో, ఉంగరాల జుట్టుతో, నిండైన వక్ష సంపదతో బొద్దుగా... 'రా! రమ్మని పిలిచే కళ్ళతో ఒళ్ళంతా కనిపించే పలుచని మేక్సీతో... కనురెప్పలు కొట్టుకోవడం కూడా మరచి ఆమె వైపు చూస్తుండి పోయాను.

ఆమె అక్కడి నుండి కదలకుండా, ముఖం ప్రక్కకి తిప్పుకోకుండా... కనీసం రెప్పకూడా వెయ్యకుండా నావైపు చూస్తుంది. నా ఒంటిలో అణువణువూ వేడెక్కిపోయి, తల నుండి కాలి వేళ్ళ వరకూ నరాలు జివ్వుమన్నాయి.

"ఒరేయ్! తమ్ముడు! ఏమిట్రా? గుమ్మం దగ్గరే ఉండిపోయావు...!" అంటూ రత్నం అక్క పిలిచే వరకూ ఈ లోకం లోకి రాలేకపోయాను. ఉలిక్కి పడి అక్క వైపు చూసేసరికి నా ప్రక్క నుండి మెడ సారించి ఎదురింటి ఆమె వైపు చూసి "ఆమే ఈ మధ్యే ఆ ఇంట్లో అద్దెకు దిగిందిరా!.. తెలుగు మాట్లాడడం రాదు. కేరళా ఆవిడ!... నీకు మలయాళం మాట్లాడడం వచ్చా?... అని అడిగింది నన్ను!...

"నా!... నాకు రాదక్కా!... అయినా మనకు ఆమె భాషతో పనేమిటి?... అంత అందమైనావిడతో భాష రాక ఇక మూగ భాషలాడవలసిందేనా?' అన్న బాధ మనసులో నాకు పీకకపోలేదు. కాని అక్కకు నా మీద డౌట్ రాకుండా ఆప్రశ్న వేసాను.

"ఏం లేదురా! ఆవిడ అప్పుడప్పుడు మనింటికి వస్తుంది. ఏమిటేమిటో వాళ్ళ భాషలో అడుగుతుంది. నా కొక్క ముక్క కూడా అర్థమయ్యిచావదు! ... అందుకే నిన్నడగుతున్నాను"

"పోని ఆమెకు ఇంగ్లీషు రాదా?......"

"రాదట!..."

"చంపావ్!... " మనసులోనే అనుకోబోయి బయటకనేసి నాలిక కరుచుకున్నాను.

"ఏమిరా అలా అంటున్నావ్?......" కాస్త అనుమానంగానే అడిగింది రత్నమక్క!...

"అబ్బే! ఏం లేదక్కా!... ఎదురింటావిడ కదా?... మాట్లాడ వలసి వస్తే ఇంగ్లీషులోనైన ఆమె బాధ ఏమిటో తెలుసుకోవచ్చని!..."

"చూడ్రా తమ్ముడూ! నీవిక్కడికొచ్చింది కాలేజీలో చదువుకోడానికి!... ఎదురింటి వాళ్ళతోనూ, ప్రక్కింటి పాపాయిలతోనూ పళ్ళికిలించి నవ్వుకోడానికి... మాట్లాడ్డానికీ కాదు, వచ్చింది! ... పిచ్చి పిచ్చిగా ఆలోచించావంటే వెంటనే మీ బావతో చెప్పి బండె క్కించేస్తాను." అంది వార్నిగిస్తూ!...

"అంటే! ఇక నుండి తన అక్క దగ్గర జాగర్తగా ఉండాలన్నమాట!" అనుకున్నాను.

ఆ తరువాత చాలా సార్లు ఆమెను నేను చూడాలని ప్రయత్నించడం, నన్ను ఆమె చూడ్డమే కాకుండా పిలవడం, కవ్వింపుగా నవ్వడం... కనుసైగ చేయడం, వెక్కిరించడం చేసేది. ఇవన్నీ నన్ను ఓ ఊపు ఊపేసాయి. కాని ధైర్యం చేసి వెళ్ళలేకపోయేవాడ్ని!... దానికి కారణం, నిత్యం నన్ను వెంబడించే అక్కకళ్ళు!... నల్లగా తుమ్మ మొద్దులా ఉండే నరరూప రాక్షసుడిలాంటి ఆమె భర్తే కారణం!...

ఓ రోజు వరండాలో కూర్చుని చదువుకుంటుంటే బయట గాజుల చప్పుడు వినిపించింది. కాస్త

అటు తిరిగి వంగి చూసాను. ఇంటి ముందు కల్లాపు చల్లి ముగ్గు పెడుతూ ఇటే చూస్తుందామె!... నేను చూడ్డం చూసి మరి కాస్త ముందుకి వ॰ గింది. లూజ్ గా ఉన్న ఆమె మేక్సీలోంచి బరువైన అంతంత పాలిండ్లు వేలాడుతూ మొనలు మేక్సీ అంచులకు రాస్తూ కలిపించసాగాయి. నా ఒంట్లో రక్తం మరొక సారి వేడెక్కి పోయింది ఒక్కసారిగా! పరుగున వెళ్ళి వాటిని ఆబగా అందుకోవాలనిపించింది.

ఆమె లేచి నిలుచోగానే లోలంగా లోకి దోపుకున్న మేక్సీ వల్ల తొడల వరకూ నగ్నంగా కనిపించసాగాయి. బొడ్లోకి దోపుకున్న మేక్సీని లాగి క్రింద కొదిలేయుగానే నా చూపు ఆమె ముఖం వైపుకి మల్లింది. నేను చూస్తున్నానని గ్రహించి మూతి మూడు వంకర్లు తిప్పి కొంటెగా నవ్వుతూ ముగ్గు పట్టుకుని లోనికెళ్ళిపోయింది.

నా గుండె గది ఖాళీ అయిపోయినట్లయింది, ఆమె అలా వెళ్ళి పోగానే!...

మరో రోజు మా అక్క ఉదయాన్నే గుడికెళ్ళింది. మా బావ మాత్రం ఇంకా ఇంట్లోనే ఉన్నాడు.

ఇంతలో ఎదురింటామె వచ్చింది. తలకు స్నానం చేసి వచ్చిందేమో ముఖం మీద అక్కడక్కడ ముత్యాల్లాంటి నీటి బిందువులు ఇంకా మెరుస్తూనే ఉన్నాయి. ఉంగరాల జుట్టును చివర చిన్న ముడి మట్టి వదిలేసింది. కొబ్బరి తౌజు లాంటి పెదవులు విడదీస్తూ పలకరింపుగా నవ్వింది. అప్పుడూ మేక్సీ లోనే ఉంది.

"మీకు మేక్సీలు తప్ప, చీరలు లేవా?" ఆమెకు తెలుగు మాట్లాడం రాదని మరిచిపోయి అడిగాను.

"నింగల్ చోదిక్కున్నద ఎనికే మనసిలాకున్నిల్లా !..." అంది.

'ఇదెక్కడి గొడవరా బాబూ!' అనుకొని, "నీవు చెపుతున్నదేమిటో నాకర్థం కావడం లేదు" అన్నాను.

ఆమె పగల బడి నవ్వింది. నవ్వేటప్పుడు ఎతయిన ఆమె ఎద బరువులు నా ఎదురుగా... మరీ దగ్గరగా ఎగిరెగిరి పడుతుంటే అలా చూస్తూ ఉండిపోయానే గాని సాహసం చేయలేకపోయాను.

ఆమె అటూ ఇటూ చూసి దగ్గరగా వచ్చి నా బుగ్గ మీద ముద్దు పెట్టింది. కూర్చుని ఉన్న నా చేతులకు ఆమె వక్షాలు బరువుగా వేడిగా... మెత్తగా తగిలాయి. ఆమె లేచి నిలుచోబోయే సరికి ఆమె మెడలో ఒంటి పేట బంగారు గొలుసు నా షర్టు గుండీకి తగులుకుని నన్ను పైకి లేపింది. నిలుచున్న నా ఒళ్ళంతా సన్నగా కంపించసాగింది.

ఇంతలో ఎవరో వచ్చిన అలికిడయ్యే గ॰

ఆమె ముందుకు జరిగిపోయి ఇటు తిరిగి నిలుచుండిపోయింది.

మా బావ వచ్చి ఆమెను ఏదో అడిగాడు.

ఆమె సమాధానం చెప్పింది.

మ బావ మరలా ఏదో చెప్పి ఆమెను పంపించేసాడు. ఆమె వెళ్ళిపోతూ "నింగల్ నల్లవనా ఎంగిలప్ఁ నింగలేక్ ఎప్పోడో పోరు తప్పెడావ్ కయియిల్లా!..." అంది.

'పాడు భాష అర్థమయ్యి చావకుంటుంది' అనుకుని తల బాదుకున్నాను. బాదుకున్నానేగాని ఆమె అన్న మాటలు గుర్తుంచుకుని నా ఫ్రెండొకడ్ని అడిగాను. వాడు చెప్పిన సమాధానం విని నోరు వెళ్ళబెట్టడం తప్ప ఏం చేయలేకపోయాను.


ఆమె అన్న మాటకు అర్థం, "అందమైన వాడివేగాని, అందుకోలేని వాడవు! అని"

ఆ మరుసటి రోజే ఆమె ఊరెళ్ళింది. ఆ రోజే మా నాన్నగారు నన్ను తీసుకుపోయారు, మా అక్కగారంటి నుండి!...

ఆ తరువాత తెలిసింది బావ అక్కతో ఏదో చెపితే అక్కే మా నాన్న గారిని పిలిపించిందని.

సడన్ బ్రేక్ తో బస్ ఆగితే ఉలిక్కిపడి గతం నుండి వర్తమానంలో కొచ్చి పడ్డాను. వచ్చి చూసుకుంటే చుట్టూ చీకటిగా ఉంది. బస్సులో లైట్లు ఆరిపోయి ఉన్నాయి.

కిటికీలోంచి బయట కనిపిస్తున్న పెద్ద పెద్ద



చెట్లు ఆ చీకట్లో బ్రహ్మరాక్షసుల్లా కనిపిస్తున్నాయి.

బస్సు కదిలింది. కూర్చున్న చోట నా ఒడిలో బరువుగా అనిపించే సరికి తలదించి చూసాను. ఇందాక నా ప్రక్కనే నన్ను అంటుకుని కూర్చున్న ఆమె నా ఒడిలో పడుకుని ఉంది. ఆమె మెత్తని గుండెలు నా తొడలకు తగులుతున్నాయి.

నా ఒళ్ళు మరలా వెడెక్కసాగింది. ఆమె వీపుమీద రెండు చేతులూ వేసాను. ఆమెలో కదలిక లేదు. వీపంతా రాస్తూ నడుం వరకూ పోనిచ్చి కాస్త పైకి లాక్కున్నాను. ఆమె కాస్త జరిగి నా మీదకు పాకుతూ గుండె మీదకు చేరి ఒదిగి పడుకుంది.

ఇప్పుడు ఆమె మెత్తని ఎత్తులు నా గుండెను నొక్కి పెట్టి ఉన్నాయి. మెల్లగా నా చేతులు ఆ మధ్యకు పోనిచ్చి జాకెట్టు హుక్స్‌ను ఒక్కొక్కటి తప్పించి, చేతుల కందిన రొమ్ములను సుతారంగా నిమర సాగాను.

ఒక్క నిముషం తరువాత ఆమె లేచి నా ఒడిలో కూర్చుంది. అప్పటికే ఆమె పిరుదులు నగ్నంగా నా తొడలకు తగలసాగాయి. ఆమె లేచి కూర్చుంటూ నాకు తీపిని పంచి ఇచ్చింది.

నా మొదటి అనుభవం ఇలా జరుగుతుందని ఎన్నడూ అనుకోలేదు, నేను!...


ఆమె చిన్న చీటీ నా జేబులో కుక్కి రావులపాలెంలో బస్ దిగి వెళ్ళిపోయింది, గుర్తుగా నా పెదవుల మీద ఓ ముద్దు ఇచ్చి!...

మరో గుర్తు కూడా ఇచ్చిందని నాకప్పుడు తెలియలేదు.

* * * * *

మా అక్కగారింటి మెట్లెక్కుతూ ఎదురింటి వైపు చూసాను. తలుపులేసి ఉన్నాయి. సాయంత్రం చూసాను. అప్పుడూ అంతే!... రాత్రి నిద్ర పట్టక డాబా మీద గాలికి అటూ ఇటూ తిరుగుతుంటే, ఎదురింటామె, ఆమె భర్తతో పాటు ఎక్కడి నుంచో వచ్చి తలుపు తాళం తీస్తూ కనిపించింది. ఆమె చేతిలో ఓ చంటి పిల్లాడు కూడా ఉన్నాడు.

ఉదయాన్నే ఆమెకు కనిపించాలని పెందలాడే లేచాను. ఆమె గుమ్మంలో ముగ్గు పెడుతుంటే కనిపించాను. మధ్యాహ్నం కనిపించాను. సాయంత్రం ... చీకటి పడ్డాక, డాబా మీద నుండి విజిలేసి మరీ పిలిచి కనిపించాను. కాని ఇన్ని సార్లు నా ప్రయత్నానికి ఆమె ఓ రెండు సార్లు చూసి, ఇంతకు ముందెన్నడూ చూడని వాడ్ని చూసినట్లు చూసి వెళ్ళిపోయిందేగాని పలకరింపుగా కనీసం చిన్న నవ్వయినా నవ్వలేదు. దీనికి కారణం ఏమై ఉంటుందా అని రాత్రంతా ఆలోచించినా నాకర్థం కాలేదు. ఎలాగైనా ఆమెను కలిసి 'నేను బోలెడంత అనుభవం గడించాను. నీకు కావలసిన తృప్తినిస్తానని చెప్పాలని నిర్ణయించుకున్నాను.




చివరికి ఆమె ఏకాంతం కోసం రెండు రోజులు నేను నిరీక్షించాల్సొచ్చింది. ఆమెతో మాట్లాడ్డానికి ఆ మధ్య నా ఫ్రెండ్ దగ్గరి కెళ్ళి మళయాళ భాష కూడా నేర్చుకున్నాను.

ఆ రోజు ఆమె భర్తలేని సమయంలో ఆ ఇంట్లో కెళ్ళాను.

ఆమె నన్ను చూసి ఇబ్బందిగా నవ్వింది. అది ఇబ్బంది కాదేమోననుకుని ఆమె కూర్చోమనకుండా నే కుర్చీలో కూర్చున్నాను. కూర్చుని "న్యాన్ నినక్కు వెండియన్! నిన్నె ప్రాపిక్యామున్! మరున్న..." ఆమె కర్థమవ్వాలని ఆమె భాషలోనే అన్నాను.

ఆమె నవ్వి, "నాకిప్పుడే అనుభవం అక్కరలేదు అప్పుడు నీకు చేతకాక పోయిన తరువాత నీకన్నా అందగాడు నాకు తారస పడ్డాడు" అంటూ నాకర్థమవ్వాలన్నట్లు తెలుగులోనే మాట్లాడింది.

ఈసారి డబుల్ ఆశ్చర్యాలు పోయాము నేను. దానికి మొదటి కారణం ఆమె తెలుగులో మాట్లాడం అయితే, రెండోది ఆమె కోరిక గురించి కాక అందం గురించి మాట్లాడం!... అదే అడిగానామెను.

"నేనప్పుడు ఓ అందగాడి అనుభవం కోసమే చూసాను. ఎందుకంటే నన్ను బలవంతంగా పెళ్ళి చేసుకున్న నా భర్త లాంటి అందవికారమైన బిడ్డ నాకు వద్దనుకున్నాను కాబట్టి!... దానికి నా మొదటి అనుభవంగా నిన్ను ఎన్నుకున్నాను. కాని ఫెయిలయ్యాను. దానికి కారణం నా భాష నీకు అర్థం కాక, నీకు ధైర్యం లేక!... అందుకే మీ భాష నేర్చుకున్నాను. నా తీపి కోరిక మరొకరితో చెప్పుకున్నాను. తీర్చుకున్నాను. ఓ పండంటి అందమైన బాబుకి తల్లినయ్యాను. అది చాలు నాకు!... నీవు మాత్రం నీ మొదటి అనుభవాన్ని నిన్ను కోరి వచ్చిన అందమైన నీ భార్యతో పొందు."

ఆమె మాటలు వినిపించిన తల పైకెత్తకుండా వచ్చేసాను. ఆమె మాటలు నా అహాన్ని దెబ్బ తీసినట్లనిపించింది. ఈమె కాకపోతే ఈమెను తలదన్నిన అందగత్తెలు నన్ను... నా అందాన్ని చూసి నా పొందు కోసం వస్తారు!... అంతెందుకు ఏ పరిచయం లేకుండానే మొన్న బస్సులో ఆమె నా అనుభవం కోసం నా పైకి ఎగబాకలేదా?... ఎగబ్రాకడమేమిటి?... తన సమస్తం అర్పించేయలేదా?... అనుకుంటుండగా ఆమె బస్సు దిగిపోతూ నా జేబులో కుక్కిన కాగితం గుర్తొచ్చింది. గబగబా లేచి వెళ్ళి సూట్‌కేస్‌లో కుక్కిన పాత బట్టలు తీసి షర్టు జేబులో కాగితం బయటకు తీసాను.

నలిగి ఉన్న కాగితాన్ని చేత్తో సాపు చేసి దాని మీద ఉన్న అక్షరాలు చదివాను.

నేను రావులపాలెం తరువాత రాయవరం వెళ్ళాలి. నా దగ్గర డబ్బులు లేవు. మీరెవరో నాకు తెలియకపోయినా మీ జేబులోంచి మీరు నిదురపోతుండగా దొంతిగా ఉన్న నోట్లలోంచి ఓ వంద రూపాయల నోటు తీసాను. అది తీస్తుండగా మీరు కదిలితే గబుక్కున మీ ఒళ్ళో నిదురపోయినట్లు నటించాను. అది ఆసరాగా తీసుకుని నన్ను మీ పైకి లాక్కున్నారు. అప్పుడు మీ డబ్బులు ఊరకనే తీసుకుంటున్నా నన్న ఫీలింగ్ నాకు లేకుండా చేసుకుందుకు మీతో సహకరించాను. మీకా అనుభవం ఎన్నోదో గాని నాకు మాత్రం పాతదే!... ఎందుకంటే నా వృత్తి అదే గనుక!...

చదవడం పూర్తి చేసి నేను గోడకు చేరబడిపోయాను. అప్పుడే నా తొడల మధ్య రివ్వు రివ్వున మండుతున్నట్టనిపించింది. వెంటనే లేచి డాక్టర్ దగ్గరికి పరిగెత్తాను. ఎందుకంటే మరో వారం రోజుల్లో ఉద్యోగంలో జాయినవ్వాలి!... అక్కడ మెడికల్ చెకప్ కూడా ఉంటుంది మరి!...

**